


ఆ చిత్రం చూసి ఆశ్చర్యపోయాను.

ఉత్తర దక్షిణ ధృవాలు కలుసుకున్నాయన్నా, ఇంకా మాట్లాడితే, అమెరికా రష్యాలకి పొత్తు కుదిరిందన్నా ఒప్పుకొని వుందును. కాని ఇది అలాంటిది కాదు! వాళ్ల గత చరిత్ర ఎరిగిన నేను ఇది నమ్మలేకపోతున్నాను.

అసలు వాళ్ళిద్దరూ తొలిసారి కలుసుకున్నప్పుడే చక్కని అర్ధవృత్తాల్లాంటి ఆమె కళ్లలో అతనిమీద అనుమానం కనిపించింది నాకు.

నాగది కిటికీదగ్గర కూర్చున్నాను ఆ వేళ. అక్కడనుంచి వీధి గుమ్మందగ్గర జరిగేదంతా చూడొచ్చు... నేను అవతలవాళ్ళకి కనబడకుండా.

వీధి అరుగుమీద గోళ్లు గిల్లుకుంటూ కూర్చున్నాడు అప్పలనరసయ్య. నా చిత్రకళాశాలలో మూడేళ్ళకిందట చేరినాటికి అతన్ని చూసి వ్యాయామ కళాశాలనుంచి రాలేదుగద అని వింత పడ్డాను. కాంక్రీటు పలకలాంటి ఛాతీ ఇనుము పోతపోసినట్టున్న దండలూ, మంచి పొడుగూ క్రమంగా ఎండిపోతూ వచ్చేడు తిండిలేక. ఇప్పటికీ తగ్గనిది అతని పొడుగు ఒక్కటే.

పెళ్ళీ పెటాకులూ లేదు. తనూ పూర్వ సంధ్యా కొంతకాలం వెలిగించినా పరీక్షలు తగలబెట్టుకోవడంవల్ల ఉద్యోగం ఇచ్చేవాళ్ళు కనబడలేదు. బొమ్మలు వెయ్యడంలో కాస్తో కూస్తో నైపుణ్యం వుందిగాని ప్రతిభ లేదు. ఓడిపోయినా అయినా శక్తి నాలుగురాళ్లు తెచ్చి తల్లిని పోషించుకోవచ్చునని నా స్కూల్లో చేరేడు.

ఆ సమాచారం కబుర్లు చెప్పమంటే అతని తర్వాతే. వీధులుండూ విన్న పోగేసి ఆకాశానికెత్తేసి, నవ్వూ అలా వెళ్ళగానే వీధు కమ్మలుకట్టి గాడిదమీద ఊరేగించి బోగా పాయించి నవ్వుకుంటాడు ఇలా ఇతరుల తప్పుతో సరదా తీసుకుంటాడు అప్పలనరసయ్య.

సన్నంగా పొడుగ్గావున్న ఓ అమ్మాయి వచ్చింది. 'రామారావుగారున్నారా?' అనడిగింది.

అప్పలనరసయ్య ఆమె పెద్దకుంకుమ బొట్టునుంచి అరికాలి మెట్టెలవరకూ చూపుని పరిగెట్టించి లొట్టలు వేశాడు. ఎర్రని సిల్కుచీర పైట ఆమె రొమ్ముల్ని నున్నగా అంటిపెట్టుకుని ఎడం భుజం మీదుగా మోచేతి దాకా జారుతోంది. వాటిమీద తలుకూ. జొన్నుల్లో నీసలా పరిలిసూ 'మా గురువుగారి కోసం వాకే అన్నాడతను.

గొంతులో ముత్యాలు కదలకుండా నర్వ 'అవునండి' అందామె.

ఇక ప్రారంభించేడు మనవాడు 'మీ మొహం చూసేగానే అనుకున్నాను లెండి. అక్కడే కళాపిపాస ఉట్టిపడిపోతోందండి. చెప్తే నమ్మరుగాని...' అంటూనే చెప్పుకు

# వంపుతప్పులు

## మద్రాభట్ల నరసింగరావు

పోతున్నాడు తన కామె ఎలాటి భావాన్ని కలిగించింది.

అతని ధోరణి నచ్చినట్టు చూసిందామె.

అది కనిపెట్టి 'తమ నామధేయం?' అని అడిగేడు అప్పల నరసయ్య. తన మాటలకి ఉడుక్కు నేవాళ్ళని మరింత ఏడిపించడం సరదా అతనికి.

'ఉషారాణి' అనడానికి మాత్రం 'నూతి విప్పి అంతలోనే మళ్ళీ బిడాయించుకుంది.

'ఓహో ప్రఖ్యాత చిత్రకారిణి ఉషారాణే నామీరు' ఎగిరి గంతు వేసినంత పని చేసి అరిచేడు

చిరునవ్వు నవ్వి ఊరుకుందామె.

అది చాలు అప్పల నరసయ్యకి. 'చెప్పరేం మరి? నేను ఆర్టిస్టుని అనుడనూరంలో పొర్లే స్తాను. మేస్టారికి ఆ శక్తి లేదు. అయితే ఓ పెద్ద చిత్రకారుడు గనక ఇతర్లని గుర్తించరు. ఆమాట కొస్తే నేనూ చిత్రకారుణ్ణే అనుకోండి. కాని మన చిత్రకళ ఆరున్నొక్కలం కం(దంగా డిప్లమా వ్యాపారంలో పరిభ్రమిస్తోంది. మీరా బాపతు కాదుగదూ?—'

'కాదు!'

పిస్తోలు పేలుడులాటి ఈ జవాబుకి కొంచెం జంకొడు. అయినా లొంగిపోకుండా 'నా ఊహ నెప్పుడూ రైటేనండి. మీ కోమలమయిన చేతులు న్నాయి చూశారూ. అవి చిత్రకళకితప్ప ఇంకెందుకూ పనికి రావని ధంకా బజాయించి మరీ చెప్తాను!' అన్నాడు

'ఇది పొగడ్త. పోనీలెండి చెప్పండి దయచేసి' అందామె నవ్వుని ఆపుకుంటూ.

పాలిక కగుచుకున్నాడు అప్పలనరసయ్య. తనకంటె ఏడాదులు ఎక్కువే చదివినట్టుంది. కొగిరం వొదుల్చుకోవాలనుకున్నట్టున్నాడు. 'అంటే నా ఉద్దేశం మీరు చిత్రలేఖనంలో అద్భుతంగా రాణిస్తారనండీ ఉషారాణిగారూ! సరే మీరు నాలుగింటికి రండి. ఆ టైముకి మేస్టారిని ఇక్కడ ఉంచే పూచీ నాది. మరి వెళ్ళిరండి.' అని లోపలికి వొచ్చాడు.

'మేసారూ కాఫీ తాగి వద్దాం పదండి' అన్నాడు ఇంతసేపూ నా కాఫీ గురించేతలో చిస్తున్నట్టు.

పోనీ గదా అని తీసుకెళితే కాఫీకిముందు తద్దినం భోజనం అంత టిఫిన్లాగేసి. పేట్లు ఊడ్చేసి బిల్లుమాత్రం నా వైపు ఎగిరేలా ఊదేస్తాడు. బతుకు తెరువులేని వాడికి ఖరీదు తేర్చినతనం అయినా ఉంటే దూ?

ఆ అమ్మాయి నిరుత్సాహపడినట్టు ఉంది. వేలుకి కొంగు చుట్టుకుంటూ తలవంచుకుని అలాగే నిలబడివుంది.

'నేనింట్లో వున్నానని ఆ అమ్మాయికి తెలిస్తే విడికి తగినశాస్తి అవుతుంది' అనుకుని 'లేచిపడు' అన్నాను.

రాబోయే తిండి ఇచ్చిన మాంసారంతో అందుకున్నాడు. 'మన పొగడ్తతో ఇప్పటికే ఓ అమ్మాయి ఉబ్బితబ్బిబ్బయి పోయిందండి. "ప్రఖ్యాత చిత్రకారిణి ఉషారాణే నా మీరు?" అని వేళాం పాడి. అసలావిడేవో గీతలు గీస్తుందని ఎవడికి తెలుసు? కానంటే "ఓహో మీరు ఎరిగిన బొమ్మలు వేసే ఉషారాణి ఇంకొకరు కాబోలు" అని పేటు ఫిరాయిద్దును—' పొదిట్లోకి వచ్చేటప్పటికి టక్కున ఆగిపోయేడు ఆ అమ్మాయి కనబడి.

ఆమె నన్ను చూసి కొంచెం తెల్లబోయి నమస్కరించింది.

'హాల్లో కూర్చోండమ్మా. ఇప్పుడే అలా కాఫీకి వెళ్ళివస్తాం' అన్నాను మర్యాదగా.

ఆమె తన చిన్నితనం విగించి ఉండడం వల్ల, కోపపు కళ్ళతో అప్పల నరసయ్యని మింగేయాలన్నట్టు చూసింది.

నే నతనివంక చూసి నవ్వుతూ 'పద' అన్నాను.

కోడుపట్టేక 'నాపరువుతీసేరు మేస్టారూ' అన్నాడు అప్పలనరసయ్య ఉడికిపోతూ.

'ఏం చెయ్యను? నాకూ సిగ్గుగా నే ఉంది—ఇంట్లో లేండి లేనని చెప్పమన్నా నను కుంటుందేమో అని. ఇంకెప్పుడూ చెయ్యవు గద ఇలాంటిపనులు?'

'ఏంచేసేరు అప్పుడప్పుడేవో తమాషాలు చెయ్యకపోతే తోచదు. ఏంచెయ్యకుండా ఉంటే ఒంటరినైనట్టు అనిపిస్తుంది. అప్పుడు తల్లిరాగం, నాదబ్రదం ఇలాంటి బెంగలన్నీ నన్ను చుట్టుముడతాయి'

అతనికళ్ళు చింతాకుల్లా అయి, ముఖం కొంచెం ముడతలు పడింది.

అప్పూటు బిల్లు క్షణంలో తెలిపోయింది.

*　　*　　*

ఉషారాణి చిత్రకళాశాలలో చేరింది. కళాభిరుచివున్న ఆమెకి నా శిక్షణం అంతా తృప్తికరంగానే వుంది. అయితే అప్పల నరసయ్య పొడం చేమట్టుకు ఆమెకి కిటుకు. మా ఇంట్లో అతనో కుటుంబంలా మెలుగుతాడు. మా ఆదరాభిమానాల్లో చనువుగా మాట్లాడుతాడు. అతను చేసే ఏపని ఆమెకి నచ్చదు. అస్తమానూ వచ్చినా అతను సెక్ చేసుకోకపోవడం కూడా ఆమెకి చికాకు కలిగించినట్టుంది.

నర్రియలిస్టిక్ చిత్రం వేస్తున్నాను.

నెమ్మదిగా నాదగ్గర చేరింది: 'మేస్టారూ, అతనెందుకు పెళ్ళి చేసుకోలేదు?' అంది.

'ఎవరు?!' కుంచె ఉరకలని ఆపకుండా అడిగాను.

'అతనే ఆ నారుడు కాయ!'

నేనామె ముఖంలో కోపపు అందాన్ని చూడ్డానికి చిత్రరచన త్యాగం చేశాను. నవ్వి అన్నాను 'నచ్చినపిల్ల దొరక్క కాబోలు!'

'అహో ఈ మన్మథుడికి తగిన రతీదేవి భూమ్మీద పుట్టలేదా?' అంది వెటకారంగా, అందమైన అధరానికి సహజమైన గర్వంతో.

'పోషించాలని భయం కావచ్చు.'

'జాలిబాటు భరిస్తున్నారు, ఇద్దరు మనుష్య రావడాళ్ళ ని'

'అతన్నే అడుగు'

ఇంతలో అతనే 'మేస్టారూ నా బొమ్మ చూద్దురు గాని రండి!' అని గోలచేస్తూ పరిగెట్టుకు వచ్చేడు.

'ఏమోయి నువ్వు పెళ్ళెందుకు చేసుకో లేదు!' అన్నాను నవ్వుతూ.

అప్పల నరసయ్య ఈ సందేహం ఎవరిదో గ్రహించేడు. ఉషారాణివంక చూసి నవ్వుతూ 'తల్లి మీద ప్రేమచేత' అన్నాడు.

'ఛీ!' అంది ఉష గబుక్కున. వెంటనే తన తప్పిదాన్ని తెలుసుకుని వేలు కరుచుకుని సిగ్గుపడిపోయింది.

అప్పల నరసయ్య ఆమె కంగారుపాటుని చూడనట్టు నటిస్తూ 'రండి మేస్టారూ,— మీరుకూడా రావాలి.' అని మమ్మల్నిద్దర్నీ తీసుకుపోయి నాకు చిత్రాన్ని చూపిస్తూ తన మామూలు ధోరణిలో నాకు అర్థంకాని అందులోని గొప్ప విషయాలు (!) బోధపరచ సాగేడు. చిత్రం మీద తన వేలుని చురుకుగా తిప్పుతూ. ఇది రన్నింగ్ మేస్టారూ, రన్నింగ్ సెన్సే ఇది!' అన్నాడు.

పైటకొంగులో కిసుక్కున నవ్వింది ఉషారాణి.

*　　*　　*

ఏదో సమయం చిక్కించుకుని ఉషారాణితో మాట్లాడాలనీ ఆమెతో స్నేహం పెంపొందించాలనీ అప్పల నరసయ్య తాప త్రయపడుతున్నట్టు గమనించాను నేను.

కాని ఆమె అతన్ని తప్పుకు తిరుగుతుంది ముభావంగా మాట్లాడుతుంది. అతను ఆశతో 'ఆమె అభిప్రాయం అడిగితే కంచె కద్దలు కొట్టినట్టు చెప్పేస్తుంది

ఒకసారి ఏదో బొమ్మ చూపిస్తున్నాను. 'రాణీగారూ ఈ ఆకులకి ఎర్ర రంగు వేశానేమని అనక్కండి. అది డిస్‌ప్లేస్‌మెంట్ ఆఫ్ కలరింగండీ' అని వ్యాఖ్యానిస్తున్నాడు.

'డిస్‌ప్లేస్‌మెంట్ ఆఫ్ కలరింగంటే చేతికొచ్చిన రంగు కళ్ళు మూసుకు కొట్టడం కాదు.' అంది ఉషారాణి.

పాపం, అతను నొచ్చుకున్నాడేమో అని జాలేసి ప్రోత్సాహపరుస్తున్నట్టుగా అన్నాను! 'ఈ మధ్య చిత్రాలెక్కువ వేస్తున్నావే. బాగానూ ఉంటున్నాయి. ఏమిటోయి విశేషం?'

"ఏముంది చేస్తారూ మీదయ. అసలు రహస్యం ఏమిటో చెప్పనా ఉషారాణిగారూ? అను పచ్చరంగు ట్యూబు మనదగ్గర లేదండీ. మీరో కొత్తది పెట్టుకోని నాకు ప్రెజెంట్ చేసేండి.'

'మీరే కొనుక్కోండి. నిన్న మీ చిత్రానికి బహుమానాలు వచ్చాయి గదా?'

"దానికి వేరే ఖర్చుందండి.'

'ఆ కొత్తచీర్ను కొనబెడతానండి. మీరు రంగులు కొనుక్కోండి.'

'అహహా అలా కాదు. మా అమ్మకి జబ్బు. మా పొరుగావిడ కొనుక్కుంది ఓ ఉదారంగు చీర. అలాంటిదే కావాలంటుంది మా అమ్మ. అదే తన కడసారి కోరిక అంటుంది. దానికి చీర కొని కొంటాను. నాకు రంగులు మీరు కొని ఇవ్వండి.'

ఉషారాణి ముఖంలో అనుమానం-చిరాకు కనిపించేయి. ఆడపిల్ల దగ్గర ఏదో కానుక స్వీకరించి గొప్ప ఊహించుకుంటూ అంతటితో ఆగక తోటివారితో 'ఇది ఫలానా అమ్మాయి ప్రెజెంట్ చేసిందిసుమా' అని చెప్పుకుంటూ తిరుగుతారే మొగవాళ్లు. అసలు అతనికి ఏదో ఒకటి కానుకగా ఇవ్వాలని ఎక్కడుందీ? అనుకుంటున్నట్టు కనిపించింది నాకు.

కాని నాకలా అనిపించలేదు. తన అమ్మతో తల్లి కోరిక తీర్చగలిగేనని తృప్తి పొందడానికే రాణితో అలా అన్నాడనిపించింది నాకు.

'నేను ఏదీ ఇవ్వను' అని వెళ్ళిపోయిందామె.

* * *

ఇప్పటికీ ఆ తరంలో చర్చ తలుచుకుంటూ అతన్ని విమర్శించే ఉషారాణి అభిప్రాయాలా అతిలని చేసేమైనా దుడుకు పరిచితి బాగా అని ప్రశ్నించుకున్నాను. చిత్రకారులలో పేరిన కొద్దికొద్దిగో ఉషా

# దంపతులు

రాణికి మా ఆడపిల్లల దగ్గర బాగా చనువై, దానితో దాపరికం లేకుండా యథేచ్ఛగా ఆమె మాట్లాడుతూంటే సమయాల్లో నాకామె భావాలు తెలుసుకునే అవకాశం దొరికేది.

ఉషారాణికి వేలంవెర్రిగా ఆడవాళ్లు ఫ్యాషన్లని అనుసరించడం బొత్తిగా కిట్టేది కాదు. మొగాళ్ళని మట్టుకు ఏమీ అనేది కాదు. 'మొగాడికేం, మహారాజు. ఆడది కొత్తతిలో మునిగి ఉండాలి' అంటుంది. అలాగని ఉషారాణికి తోటి ఆడవాళ్ళమీద అసూయనో ద్వేషమనో అనుకోకూడదు. ముఖ్యంగా ఆడపిల్లల పెళ్ళిళ్ళ గురించి ఏవైనా విశేషాలు విన్నప్పుడు ఆమె ఎంతో సానుభూతి కనబరచేది. "ఫలానా అమ్మాయి తల్లిదండ్రుల్ని ఎదిరించి మరీ వచ్చినవరుణ్ణి చేసుకుంది.' అంటే ఉషారాణి హర్షిస్తూ 'అవును మరి. జీవితాంతం ఉండేది భర్తతో గాని తల్లిదండ్రులతో కాదు గదా' అనేది. 'ఫలానావాళ్ళో బాలవితంతువు మళ్ళీ పెళ్ళి చేసుకుంటుందంటే 'మంచిపని చేసింది. చిన్నతనంలోనే తనకి పెళ్ళి చెయ్యడమో, గొగ్గిని కట్టబెట్టడమో తల్లిదండ్రుల పొరపాటు. వాళ్ళ తప్పుకి ఆమె ఎందుకు అనుభవించాలి శిక్ష?' అంటుంది.

ఇలా ఆమె మాటలు వింటూ ఆమె దృక్పథం ఏమిటో తెలుసుకోవాలని చాలా శ్రమపడ్డాను.

ఆమెని మూడో పెళ్ళి వాడికి కట్టబెట్టారు. డబ్బుకి లోటు లేదు. భర్త ఇంజనీరు. మనిషి బాగా గణించి ప్రస్తుతం మంచంలో ఉన్నాడు. భర్త రోగంతో పడివున్నప్పుడు తాను చక్కని దినవక్రలా సింగారం చేసుకు తిరగడం బాగుండదుగదా. ఉషారాణి ముసలి భర్తకు తగినట్టు తనవయసుకి మించిన పెద్దతనం అలవరుచుకోగలిగింది. తనతోటి

ఒకచోట రెండు కప్పలు మాట్లాడుకొంటున్నాయి.

మొగకప్ప: (ఆడకప్పతో) మా బావా, నిన్న మన ప్రక్కింటిఆయన, తనపెళ్లాంతో పోట్లాడితే, ఆవిడ బావిలో దూకిందట! పాపం అతను చాలా దుఃఖిస్తున్నాడు.

ఆడవాళ్లంతా చిన్నపిల్లల్లా ఉండి కావాలని నంతమంది పిల్లల్ని కంటూ, సినిమాలకి పోతూ షాపింగులు చేస్తూ హాయిగా ఉండడం ఆమెకి అసూయని కలిగించి ఉండవచ్చు. అందుకే ఆడవాళ్ల ఫ్యాషన్లని నిరసిస్తుంది.

ఈ నా ఊహ ఖచ్చితమైనదని ఋజువు చెయ్యను.

వైవాహికాది విషయాల్లో తోటిస్త్రీలలో ఎవరికైనా అన్యాయం జరిగితే ఉషారాణి పడేబాధ, వాళ్ళకేదైనా మంచి జరిగితే ఆమె పొందే సంతోషమూ, వాటిలో నిజాయితీ చూసిన ఏ మనిషీ ఆమెకి ఆడవాళ్లపై అసూయ అని కలలో కూడా అనుకోలేరు. ఆమె స్త్రీల పోకళ్ళను విమర్శిస్తుందంటే, దానికి కారణం, తనకి లేనివి ఇతరులకివున్నాయని కళ్లలో నిప్పులు పోసుకోవడం కాదు, తోటివారికి ఉన్నవి కొన్నయినా తనకి లేవనే బాధ.

కాని తనజీవితం బాధామయం అని సూచించే లక్షణమొక్కటీ ఆమె ముఖం మీద కనబడదు. ఆడవాళ్ళ మధ్య ఎప్పుడూ చిరునవ్వుతో కమ్మగా మాట్లాడుతూంటుంది. వాళ్ళతో సరసాలు కలుపుకుని దగ్గర చుట్టంగా ఆప్యాయంగా అరిందాలా పెద్ద పెద్ద సంసార విషయాలు మాట్లాడుతూ వుంటుంది— ఈ ఇరవై ఏళ్ళ ఈడులోనే.

మా ఆవిణ్ణి 'వదిన' వరసతో పిలుస్తూ దాని పనుల్లో అడ్డుపడుతూ ఉంటుంది ఉషారాణి.

నా భార్యని ఆమె అలా పిలుస్తూవుండగా అప్పలనరసయ్య ఓసారి విన్నాడు. ఓ చిరు నవ్వు నవ్వుకున్నాడు బుర్రలో ఏదో కొంటె పనికి ప్లాను తయారయినట్టుంది.

'అక్కయ్యగారూ!'

తెలబోయింది నా భార్య. అతనెప్పుడూ తనని అలా పిలవలేదు.

నేనుమట్టుకు ఈ పక్క ఉద్దేశం గ్రహించాను. ఉషారాణితో మరదలు వరస కలుపుకోవడానికి ఎత్తు.

'ఏమోయి?' నవ్వుతూ అంది నా భార్య.

'చూడండి మరదలుగారు ఈ చిన్న ఈడులోనే అలా బిగచుట్టుకుని చంద్రవంకలా పువ్వులు పెట్టుకోవడం అంత బాగులేదుకదూ? నల్లతాచులా బారు జడ వేసుకుని మధ్యలో 'పాళ్ళ' చామంతి పువ్వు పాదికోని, తలలో నిండుగా పువ్వులు ముడుచుకుంటే ఎంతో అందంగా ఉంటుందంటూ?' అన్నాడు అప్పలనరసయ్య అభినయంతో.

ఉష అటుతిరిగి ఉన్నా ఆమె అప్పటి బాధ ఊహించుకుని భయపడ్డాను.

'నీకెందుకోయి ఈ అనాధికబుర్లు?' అని చెయ్యి పట్టుకుని బయటికి తీసుకు వచ్చేను.

కాఫీ కప్పులో పడేశాను.

అటునుంచి వచ్చిన తర్వాత మళ్ళీ నా ఆవిడదగ్గర చేరి అప్పుడే వరసయ్యా 'అక్కయ్యా గారూ' అన్నాడు.

కుక్కతో ఎంతసేపు తిన్నగా ఉండ గలం!

'మరదలు గారు వెళ్ళిపోయారండీ!'

'ఆ' అంది నా ఆవిడ. తనూ నా మాట్లా డని చెప్పిన అబద్ధం. కొంపతీసింది.

'పాపం అమాయకురాలు ఎందుకంటే ఈ విడికి కాలుజారలూ, పాపనలూను! నిజం గా నే చేసేసుకుంటుంది కబోలు రేపు. మొగుడు మాటలో ఇల్లు ముంపలేగి. ఆవిడ తన జన్మలో శ్రీవారిని కొడితే స్వర్గసౌఖ్యం పొందుతా దాయనా'

నా భార్య నవ్వబోయి 'ష్' అని నోరు మూసివాన కిల్లించుకుంది.

ఆ మహారాణీ పక్కగదిలోనుంచి తలవంచు కుని వచ్చింది.

మేమంతా నిర్ఘాంతపోయేం.

ఆమె ముఖంలో కత్తివాటుకి నెత్తురు చుక్క లేదు.

భయం అవమానాలచేత వాడిపోతు న్నాను. నా బుర్ర వెయ్యి చెక్కలైపో యేటట్లుందని అనిపించింది.

గుమ్మంలో అడుగు వేసుకుంటూ వెళ్ళి పోతోందామె

దగ్గరగా వెళ్ళాను. 'మహారాణీ' తర్వాత ఏమనాలో తోచలేదు.

'కొంచెం వొంట్లో బాగులేదు.' అంది ఆమె.

'కాస్త కాఫీ పుచ్చుకుని రిక్షామీద వెళ్ దురుగాని.' అన్నానుగాని వచ్చి మంచినీళ్ళ యినా పుచ్చుకుంటుందా ఆ దేవత నా దరిద్రపు కొంపలో!

'పడుకోగలనండీ, ఫర్వాలేదు'

'అతన్నికి అక్కడ మాక్కల్లో ఉండ నివ్వను, ఆ మహారాణీ భర్త ఉండనివ్వను.' అనేంత ఎక్కువయింది నాకు.

'అతని తప్పేముంది మేమేనూ. నాదసలు దౌర్భాగ్యపు జన్మ.' అని గడపదాకా వచ్చింది.

'మళ్ళోసారి దీపాట్లు పెడితేగాని అత నికి బుద్ధి రాదమ్మా.'

'ఎంచేశాడని మీరనారూ. అసలు చిన్న నాటినుంచి నా తలరాతే ఇంత. ఎవరైనా నాకు ద్రోహం చేసినా, ఏమయినా అన్నా మనస్సులో నే బాధ పడతాను తప్ప ఎదురు ఆడలేను.' అంటూ గడపదాటేసింది.

లక్ష్మీదేవే నా యింటినుంచి వెళ్ళిపోయి నట్లనిపించింది

పోట్లాటలలో తలలు ఎగిరిపోతను [illegible] చూశాను కాని అవని ఇవ్వాళ గొడవ [illegible] [illegible]



# దంపతులు

నేను ఆశ్చర్యపోయి చూస్తూ ఉన్నానని కొంతసేపటికి గాని తెలియలేదు.

*  *  *

'ఇక ఈ నాలుగు పెళ్లూ ఎలాగైనా సరే అర్ధ సూర్యుల్లో ఉండిపోవాలండి. ఇందాక శ్రమపడి ఇప్పుడు వదిలేస్తాను'

'నిష్ప్రయోజనం! అన్నాను నేను కటువుగా.

'డిప్లమా, వెతకడిప్లమా దానికోసం కాగు మేస్టారూ. అసలు అలా ఉండిపోవాలండి. కళాసేవకోసమైనా.'

'నువ్విప్పటి దాకా చేసిన కళాసేవ చాలు. ఇహ వెళ్లు.'

నేనంత గంభీరంగా ఉండడం అప్పల నరసయ్య జన్మలో ఎరగడు. భయపడి కాళ్లు పట్టుకున్నాడు. 'మీరిలా ఇప్పుడు వదిలేస్తే సర్వనాశనం అయిపోతాను మేస్టారూ' అని ఏడ్చాడు.

ఊరుకున్నాను.

కళారాధనలో నవనీతమైన నా హృదయం జీవితంలో ఎంతో మంది అప్పల నరసయ్యలకి ఆసరా అయింది.

మరో మూడు నెలలకి ఉషారాణి థర్డ్ పోయేడు.

మరి మూడు నెలలకి అప్పల నరసయ్య తల్లి పోయింది.

అతను మళ్లీ నాకు కనబడలేదు.

నా విద్యార్థి ఒకడు అతను వెళ్లిపోతున్నప్పుడు ఎంతగానో నచ్చజెప్ప జూచేటట— 'చరిత్రలు చదువుకో. ఇకెందుకని?' అని. అని. 'ఇంక నా కెందుకివి? నా ఒక్క పొట్ట కోసం డిప్లమాలూ, డిగ్రీలూ కావాలా. రాళ్లు మోసినా బతుకుతాను. బతుకు భయం మాత్రం ఎవరికి లోటు?' అని బదులిచ్చేడుట అప్పల నరసయ్య.

ఎంత నిరాశ!

ఉషారాణి పుట్టింటికి వెళ్లిపోయింది.

ఇప్పుడీ పురాణం చెప్పేదాకా వాళ్ల గురించి నాకేం తెలీదు. ఇప్పుడే నా తెలిసింది ఉషారాణీ అప్పలనరసయ్యలకు పెళ్లయిందని, ఆ దంపతులిద్దరూ మర్నాడు నా ఆశీర్వాదం కోసం వస్తున్నారని.

ఉషారాణి అప్పల నరసయ్యల పెళ్లి ఎందుకు ఎలా జరిగిందని ప్రశ్నించుకుంటూ ఏవో జవాబులు ఊహించుకుంటూ వాటిని నేనే కొట్టివేసుకుంటూ తెల్లవారాలని మంచు మూర్తిలా నిలుచుంటూ మర్నాటి ఉదయం వాళ్ల రాకకోసం కాచుకూర్చున్నాను

*  *  *

'ఆశీర్వదించండి మేస్టారూ!' అని నమస్కరించింది ఉషారాణి.

(62-వ పేజీ చూడండి)


## చదవాలి-సుఖపడాలి


దాంపత్య జీవితంలో బలహీనులయి. నానావిధ ... ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒకతల్లికి నాలుగు 80 సంతానం కలుగుతుంది నేటి అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వలన ఫలితాలు, వాటిలో లోపాలు. బస్తీ తరిబీజాలు, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు, యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు. "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇది క్రిందిచోట దొరుకును. ... ప్రచురణలు. ... ఆంధ్రకు నా ... వి. పి. పోస్టుద్వారా మాత్రం పంపబడును



PAKCO పాక్కో స్లో స్పీడ్, కోలు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

- పనిచేయ ప్రారంభించుట తేలిక
- తక్కువ ఇంధన ఖర్చు
- క్రమమైన పవర్
- దిట్టమైన నిర్మాణం
- ఎక్కువ మన్నిక
- అద్భుతంగా పనిచేయును
- బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు




మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు

Grams: "LAMP"  K. S. SHIVJI & CO.,  (Estd 1903)

Phone 1561?  పోస్టు బాక్స్ నెం. 6, 178 79 బ్రాడ్వే, మద్రాసు-1





# దంపతులు

(87-వ పేజీ తరువాయి)

ఆనందపు తొట్రుపాటుతో గొణిగేడు: 'మా కిద్దరికీ సుఖంగా ఉండటం...'

'నేను మాత్రం ఆశీర్వచనం మరియూ సాక్షికోసం వచ్చేను మేస్టారూ.' అన్నాడు అప్పల నరసయ్య నవ్వుతూ.

సుబ్బాపతి కృతజ్ఞతాపూర్వకంగా నిశ్శబ్దంగా ఉండిపోయాడు. తన పూర్వపు జీవితంలో ఇలాంటి ఘట్టాల్ని తలుచుకుని నవ్వుకుంటున్నట్టు ఉన్నాడు. ఇప్పుడు మనసులో ఏదో నిండుతనం, హాయిగా తనం ఉట్టిపడుతున్నాయి.

ఉషారాణి చిరునవ్వులు అలాగే ఉన్నాయి. కాని పూర్వపు ఆమె నవ్వు మేఘాన్ని వెంట బెట్టుకున్న చంద్రవంకలా విషాదఛాయలని కనబరిచేది. ఇప్పుడో, చీకట్లని తరిమేసిన ఉషస్సులా శుభ్రంగా, చుట్టూ హాయిని కురుస్తోంది.

ఆమెలో ఇంకో మార్పూ లేదు — రిబ్బన్ లేకుండా వేసుకున్న వాలుజడ తప్ప.

ఆహ్లాదంగా ఏకాంతంగా ఉన్న స్టాఫ్ క్వార్టర్సులోకి పోతున్న నా మనస్సులోని సందేహాన్ని ఆమెను అడుగుదామని 'ఉషారాణీ లోకంలో ఇంతమంది మొగాళ్ళున్నారు. అప్పల నరసయ్యకే ఈగొప్ప అదృష్టాన్ని ఎందుకు కలిగించావో చెప్పవూ?' అన్నాను హాస్యమైనంత మృదువుగా — అప్పల నరసయ్య 'మేం ఏదో కాదని' నా అభిప్రాయమైనట్టు ఆమె ఎక్కడ గ్రహించేస్తుందో అనే భయంతో.

ఉషారాణి మోకాళ్ళమీద గడ్డం ఆనించుకుని కాలివేళ్ళవైపు చూసుకుంటూ కూర్చుంది.

'ఏం ఉషారాణీ మాట్లాడవు?'

'మీరలా అంటే ఏమనాలో తెలియడం లేదు మేస్టారూ. మొగవాళ్ళు ఎప్పుడూ అదృష్టవంతులే. నేను పుట్టుకతోనే నిర్భాగ్యురాలిని. ఆయ నేనన్నా అదృష్టవంతురాలుగా చేద్దామని నాకోసం పాటుపడుతున్నట్టనిపిస్తుంది. రెండు, మూడు ఈ ఆరునెల్లలో నిరీక్షించేను. కొట్లాడి, పడ్డాన్నాయి, నిర్లక్ష్యం చేసి వెళ్ళిపోయేను. ఒకరాత్రి మా యింటికి వచ్చేరు. రాత్రిళ్లా ఆయన పువ్వులాంటి హృదయాన్ని విప్పి చేసేరు. తర్వాత సినిమాలో సీటుకి పక్కగా చేరేరు. అదీ నాకోసమే మేస్టారూ! అది ఎగురుతున్న నిప్పని నా దానికి, నాకళ్ళు తెరవడానికి. అలాంటి వారిని అదృష్టవంతుని గా చేసే భాగ్యం కూడా నాదే, నాకు, మేస్టారూ! అందా మొత్తాన్నేలో కదూ మేస్టారూ.

ఆమె ఏం మాట్లాడుతుందో బోధపడలేదు. అనేక సందేహాలు తల్చుకుంటోంది. జేన్ని పూర్తిగా చెప్పడం లేదు. ఆయా విషయాల మధ్య ఉన్న సంబంధం కూడా అంతుపట్టడం లేదు. సాధారణంగా ఇలాంటి వాటిని గ్రహించని. నా లాంటి వాడికి ఆమెని ప్రశ్నించే సాహసం లేదు.

అడిగేశాను: 'అసలు మొదట పుట్టింటికి వెళ్ళిపోయిన తర్వాత అతను ఎక్కడ కనబడాడు నీకు?'

'మా నాన్నగారికి ఓ ఉత్తరం వ్రాసేరు, మీరెరుగరూ? ఓ నాడు నేనింట్లో నుంచి వెళ్ళిపోయాను. అప్పుడే నీ తో నాన్న సంగతి అక్కర్లేదు అంది? చేటుకెదుర ఆయన!

'సకలీపూట బోగలు రాయడానికి నా తోటి కాదానికి ఒప్పుకుని కుదురుకున్నారట. చూడండి మేస్టారూ. ఆయన నాలో ఆశాజ్యోతి వెలిగించిన సాహసాన్ని తిరిగి తెస్తారు. పోగలు రాయడాని కుపక్రమిస్తూ నాతో. నేను ఎందుకో వారిలో నేను నాలుగే అంతలో ఆయన మనసు కాదనలేదు. అంతకన్నా ఆయన గొప్పగా తలిచారు. ఆమె ఎటుగానే నిర్భాగ్యురాలిగా మొదటిలా ఏదీ లేకుండా ఉంటే నా చేతిలో దిగజారిపోయేను.

'నా స్నేహితుని తెలిసినాకే ఆయనకి మా నాన్న కొత్త కారణమైన ఉద్యోగం వేయించారు.

'తర్వాత ఆయన రోజూ మా యింటికి వచ్చేవారు —'

ఇక్కడనుంచి ఏం జరిగిందీ ఊహించుకోవడం నాకు సులభమే. అంతేకాని ఆమె పెళ్ళి ఎలా జరిగిందీ తెలుసుకోవాలనిపించలేదు నాకు. అసీ నాకు చెప్పకున్న ఉన్న ఉత్సాహం లేకపోతున్నాను. 'ఆ, నా, నా యింటికి వచ్చేరు. రాత్రిళ్లా ఆయన పువ్వులాంటి హృదయాన్ని విప్పి చేసేవారు. అన్ని రంగుల కొత్తకలలూ నా కండ్లని దగదగలాడిస్తున్నాయి.

వెంటనే ఆమె కథ వానికి అర్థమవుతూ, 'ఒకరాత్రి అతను మీ యింటికొచ్చి అతని గురుస్వరూపాన్ని చేసేవాడు ఫుకడా. ఉషారాణీ! అడిగినందుకు ఏమనుకోకు ఏం చేసేవు? నువ్వేమన్నావు?...' అని అడిగేశాను.

ఉషారాణి నవ్వింది. 'అంత గొప్ప గొప్ప వాటి జోలికి పోలేదు, మేస్టారూ. అంతేకాదు మీరు ప్రశ్నించినమీద మీరు అలాంటి ఉహలు ఎలా కలుగుతున్నాయో విచిత్రం. అయినా ఒక రకంగా ఆ రాత్రి నాకు అగ్నిపరీక్ష. ఆయన హృదయానికి నా అయినవతానికీ ఎంతో ముఖ్యమైన ఇద్దరు వ్యక్తులు కాలి పోతున్నారు ఆ రాత్రే...'

ఉషారాణి ఆ కథంతా చెప్పసాగింది. ఆనాటి సంఘటన ఆమె హృదయంమీద కత్తి ముద్ర వేసినట్టుంది. ఆవేశంతోనూ అభిమానంతోనూ యథాతథంగా ఆమె ఆ కథ అంతా చెబుతూవుంటే నాకు కళ్ళకు కట్టినట్టుంది.

* * *

ఆ రాత్రి ఉషారాణి భర్త — ఇంజనీరుగారు — ఏ కళ్ళో జీవితపు సరిహద్దులు తనని దాటించేస్తూంటే ఇంకో ఆశతో వెనక్కి చూస్తున్నారు. డాక్టరు ఆయన మంచం దగ్గర కుర్చీలో ఆలోచనలో మునిగివున్నారు. నిర్లిప్తంగా చూస్తూ నిల్చుంది ఉషారాణి.


తలుపు చప్పుడు.

వెళ్ళి తీసింది.

అప్పల నరసయ్య కంగారుగా లోపలికొచ్చేడు.

'మా అమ్మకి ప్రాణం మీదకి వచ్చింది. ఓ వొంద రూపాయిలిలా ఇవ్వండి.' అని చెయ్యి జాచేడు.

ఉషారాణి తెల్లబోయింది. కొంచెం సర్దుకున్న తర్వాత 'అంత డబ్బు నా దగ్గర ఎక్కడి దండీ, అప్పల నరసయ్యగారూ' వెక్కిరింపుగా పలికి ముసిముసి నవ్వుతో ఆదరం నొక్కిపట్టింది





RATNAMS 'N'-OIL.

అంగసరిములు బలహీనత చెంది, చిన్నదనమునో తిరిగి యథాప్రకారం అయిపూర్తిగ సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1.4.0 కొనదలసినవారు ముందుగా 1.4.0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అగింటనుకునువరకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) సులక పేటబిల్డింగ్స్, అజంపూరామార్కెట్ దగ్గర, హైదరాబాద్ (దక్కన్) 2 A. P.

ఈ వేళాకోళంనిండా విషం.

అప్పల నరసయ్య దాన్ని పట్టించుకునే స్థితిలో లేడు.

'ఎక్కడి దేమిటి? ఇంట్లో లేదూ?' ఇది అవకాశం కొద్దీ కసరడం.

'ఉందమ్మా కాని నేను అపదాన్ని గదా? ఇవ్వడానికి నాకు స్వతంత్రం ఉండొద్దూ?'

అప్పల నరసయ్య రెచ్చిపోయేడు.

'సాయం చెయ్యడం ఇష్టం లేనప్పుడు ప్రతీ ఆడదీ చెప్పేకుంటిసాకు ఇది. అంత లోతుగా స్వతంత్రం లేకుండా బానిసగా బతుకుతున్నావా?'

గొడ్డుదెబ్బ తగిలిన పిపుమీద పడ్డట్టు అయింది ఉషారాణికి. అయినా ఆమె తలొంచుకుంది—మౌనంగా.

'పోనీ మీ ఆయన్ని అడిగి ఇయ్యి.'

'ఆయన మాట్లాడే స్థితిలో లేరు. నేను చూడాలి మీరు వెళ్ళండి.'

ఉషారాణి గట్టిగా నిశ్చయించుకుంది—అతనికి సమయంలో సాయం చెయ్యలేకపోవడం ద్వారా అతనిమీద కసి తీర్చుకోవాలని.

నువ్వు ప్రేమించే వ్యక్తికీ నీకూ మధ్య గోడ ఉంటే, ఆ అడ్డుగోడమీద కోపం ఆ వ్యక్తిమీద ద్వేషంగా మారుతుంది. అప్పుడు మళ్ళీ ఆ ధ్యేయాన్ని కులాసాగా పొందలేక దాన్ని బలిపెట్టే వ్రతంలా, కసి ప్రియమైన ఆ వ్యక్తి కళ్ళనుండి రక్తం కార్చే దాకా తలపడిపోతావు.

సరిగ్గా ఇప్పటి ఉషారాణి నిశ్చయానికి వ్యాఖ్యానం.

అప్పల నరసయ్య దుఃఖంతో వణుకుతున్నాడు. 'అమ్మ బాధతో పోరాడుతోంది ఉషారాణీ. డబ్బుపోసి మందులూ ఇంజక్షనూ కొంటే బతికే ఆశ ఉందంటున్నాడు డాక్టరు. నువ్వు తప్ప నాకీ ప్రపంచంలో ఇంతడబ్బు ఇవ్వగలిగే వాళ్ళూ, ఇచ్చేవాళ్ళూ లేరు.'

'వెళ్ళండి. ఇంజనీరుగారి పరిస్థితి బాగు లేదు.'

'నాకు తెలుసు. క్షణంలో వెళ్ళిపోతాను. నన్ను కంపించు. అమ్మని చూసుకుందువు గాని.'

'లాభం లేదు. వెళ్ళమంటున్నాను.'

'అలా అనకు ఉషారాణీ. అమ్మ నాకు ఆప్రాణం. ఆమె పట్ల నా విధిని ఎక్కడ సరిగా నిర్వర్తించలేకపోతానో అనే భయంతో పెళ్ళికూడా చేసుకోలేదు. ఇంకా ఏ త్యాగం చెయ్యడానికైనా సిద్ధమే— ప్రయోజకుణ్ణి కాలేకపోయేను. ఈ ఉపకారం—'

'మీకెవ్వరూ చెప్పరా?' ఆ గదిలోకి విసవిస నడిచి వొచ్చింది.

ఆమెని ద్వారందాకా వెంబడించేడు అప్పల నరసయ్య.

# దంపతులు

ఉషారాణి పెద్ద గొంతుకతో డాక్టరుకి చెబుతోంది: 'డాక్టరుగారూ ఆయన్ని రక్షించే భారం మీదే. ఎంత డబ్బయినా కురిపిస్తాను—'

పిరికిగా 'ఉషారాణీ!' అని పిలిచేడు అప్పల నరసయ్య.

'ఇక్కడికి కూడా తయారయేవా?' అని చీదరించుకుంది ఉషారాణి.

రెండుపిడికిళ్ళతోనూ చొక్కా పట్టుకుని దీనంగా ఆక్రోశించేడు అప్పల నరసయ్య. 'నేను నీకేం అపకారంచేసేను ఉషారాణీ? ఒకవేళ చేసినా క్షమించడానికిదా సమయం? ఇదా మార్గం? ఇలా—?'

ఉషారాణి విషంనిండిన మనస్సు ప్రశాంతతతో అంది నెమ్మదిగా: 'మీరు నాకేం అపకారం చెయ్యలేదు. చెయ్యాలనుకున్నా చెయ్యలేరు.'

వెంటనే డాక్టరువైపు తిరిగి 'డాక్టరుగారూ, ఎంతఖరీదయిన మందులైనా సరే రానివ్వండి. నిముషాలమీద తెప్పిస్తాను' అంది.

డాక్టరు నవ్వుతూ 'ఖరీదైన ఇంజక్షన్లు నాదగ్గరే ఉన్నాయనుకోండి. ప్రయత్నించవచ్చు కాని—' అన్నాడు.

'అయితే ప్రయత్నించండి. మీ ప్రయత్నాలకి చెల్లిస్తాను. ఫలితానికి కాదు' అని ఒక్కక్షణంసేపు అప్పల నరసయ్యవైపు తీక్షణంగా చూసింది.

అప్పల నరసయ్య ఇక పట్టలేకపోయేడు.

'నా అసమర్థతనీ నీ సమర్థతనీ నా మొహం మీద రుజువుచెయ్యడానికి కాకపోతే ఎందుకు రాణీ ఆ మనిషికిప్పుడన్ని సూదిపోట్లు?'

ఉషారాణి కూడా తనకత్తితో సిద్ధంగానే ఉంది 'ఏమిటే నా భర్తకి మందుల అవసరం తీరిపోయిందంటావా? నీ తల్లికి మట్టుకు ఆ అవసరం ఉందనుకుంటున్నావా? దుర్మార్గుడా!' అని అప్పల నరసయ్య స్వాభిమానంపైకొట్టేటంతి దెబ్బతీసింది.

'ఎవరోయి నువ్వు? ఏమిటిది?' అని డాక్టరు అరిచేడు.

'మీరు జోక్యం చేసుకోవద్దు!' అని ఆయనకు అంటించింది ఉషారాణి.

చప్పగా కూలిపోయేడు అప్పల నరసయ్య. అతనికి ఏడుపొచ్చింది. ఏడుస్తూనే కొంతసేపటికి లేచి 'ఉషారాణీ మనమధ్య అగాధాలున్నాయి. నాతో ఒకరి గుండె నొక్కుకుంటున్నాం. వెళ్ళిపోతాను ఉషారాణీ. మా నీకు నమస్కారం నా పరిధి దాటి ఏమన్నా మన్నించు. ఇప్పటివరకూ నిన్ను పెట్టిన బాధలు, నాకు ఏళ్ళుకొలదీ తినమను దుఃఖాలకి. పోతున్నా ఉషారాణీ' అని పారిపోయేడు వణుకుతూ, లేస్తూ.

కొంతసేపు ఉషారాణి బొమ్మలా, అతను పోయిన ద్వారంవైపు చూస్తూ నిలబడిపోయి ఒక్కసారిగా చేతుల్లో ముఖం దాచుకుని బావురుమంది.

తనకంటె ముందే ఆ వార్త ఆమె కెలా తెలిసిందా అని ఆశ్చర్యపడుతూ సెతస్కోపు కోటుజేబులో పెట్టుకుని సంచీతో జారుకున్నాడు డాక్టరు.

ఆడవాళ్ళ ఏ ఏడుపుకి, ఏ నవ్వుకి ఏ అర్థమో ఎవరికి తెలుసు!

* * *

ఇదంతా విన్నాక నాకో కొత్తసందేహం కలిగింది. తనవల్ల అప్పల నరసయ్యకి ఓ అన్యాయం జరిగిందనే భావనతో, దానికి పరిహారంగా అతనికి తన్నుతాను అర్పించుకోలేదు గద ఉషారాణి? తన పాపానికి నిష్కృతి అతన్ని పెళ్ళిచేసుకోవడంతోనే అని ఆమె భావించిందా, అంతే, ఈ పెళ్ళివల్ల కూడా ఆమెకి సుఖం ఉండదని నా భయం.

ఆ అనుమానాన్ని కొంచెం మృదువుగా వెలిబుచ్చేను.

ఉషారాణి సిగ్గుపడి నవ్వి ఊరుకుంది.

'నీ కతనంటే ఎప్పుడూ గౌరవమేనా?'

'గౌరవమే కాదు మాస్టారూ—' అని సిగ్గుతో ఆ వాక్యాన్ని పూరించలేకపోతూంటే అప్పల నరసయ్య నవ్వి అందుకున్నాడు.

'గౌరవమే కాదు మేస్టారూ, ఎంతో మాటవినేది కూడా. ఆమె మాటకి ఓ ఉదాహరణ—డిస్ ప్లేస్ మెంట్ ఆఫ్ కలరం గంటే ఏది కాదో ఆమె ఉదాహరించిన తీరు, ఏది అవునో ఆమె చెప్పలేదు మళ్ళీ'

ఉషారాణి విచ్చుపళ్ళలాంటి చెక్కిళ్ళు ఎఱ్ఱెక్కాయి.

నేను నవ్వుతూ ఆమె ముఖం చూపించి 'ఇప్పుడు ప్రదర్శిత భావ్యకంగా చెబుతోంది. ఇదే డిస్ ప్లేస్ మెంట్ ఆఫ్ కలరం గంటే!' అన్నాను—ఈ కాస్పూ పాంకే తేటంగా స్పష్టంగా ఉండాలని మరిచి.

నవ్వడానికేం లేకపోయినా, ఉషారాణీ అప్పల నరసయ్యా ఒకేసారి నవ్వు విరగబడ్డారు.

నాకు ఉషారాణి ఒకప్పుడు వింతగా అనిపించలేదు. పైగా ఇప్పటి ఉషారాణీ అప్పల నరసయ్యల సంబంధం ఎంతో సహజంగా కనిపిస్తోంది. గతంలో చిక్కుముళ్ళు కోపతాపాలతో కూడినవాళ్ళ ప్రవర్తన పరిమాణం సాయంతో వ్యాఖ్యానిస్తే ఈ దంపతుల అనుబంధం ఎన్నో జన్మల నాటిదనీ, తమ ఆత్మలు అంత సన్నిహితంగా ఉన్నాయని ఎడంగా ఉంచే పరిస్థితులని తప్పుకొని దుఃఖంకొద్దీ వాళ్ళు అలా ప్రవర్తించేరనీ తోస్తుంది నాకు. ★